# 8

# గొప్ప పేరు ప్రతిష్ఠలు

## 2 కొరింథీయులకు 8:1-9:15

“మరియు మేమింత విస్తారమైన ధర్మము విషయమై పరిచారకులమై యున్నాము గనుక దానిని గూర్చి మామీద ఎవడును తప్పుమోపకుండ మేము జాగ్రత్తగా చూచుకొనుచు ...” (8:20).

ఈ రోజుల్లో మన స్థానిక సంఘాల్లో ఆర్థిక విషయాలకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు ఆ విషయంగా ఈ రెండు విధాల ప్రతిస్పందన వినిపిస్తుంది. ఏదో ఒక ప్రత్యుత్తరం లభిస్తుంది. ఒకటైతే, ఏంటి మన సంఘం ఎప్పుడు డబ్బు డబ్బు కావాలంటూ అడుగుతుంది అని నిరసన వ్యక్తం చేయడం. మరో స్పందన, నిరసనకంటే యింకా ఎక్కువ విసుగుదల కనబర్చడం జరుగుతుంది. ఈ రీతిగా చూస్తే సంఘం యొక్క విధి నిర్వహణలో ఈ డబ్బుకు బడ్జట్‌కు సంబంధించిన బహిరంగ చర్చ అనేది సంఘం యొక్క ముఖ్యమైన విషయాల మధ్య అనవసరంగా చొప్పించ బడిందని, దాన్ని ప్రక్కకు పెట్టేయడం మంచిదని గ్రహించగలగాలి. ఇక్కడ విషయాల పట్ల ఆసక్తి లేని రెండు నిరసనల ద్వారా సంఘం ఆర్థిక సంబంధమైన చర్చను అసలు ఎత్తకుండవుంటే మంచిదని అనిపిస్తుంది. సంఘము యొక్క ఆర్థిక విషయాల పైన జరిగే చర్చ యొక్క స్పందనల వెనుక చెప్పలేని భావనవుంటుంది: సంఘం యొక్క ఆర్థిక వ్యవహార బాధ్యతలు. అది కూడ ఎప్పుడు డబ్బు డబ్బు బడ్జెట్ అంటూ ఆత్మీయతకు దూరంగా ఆలోచించే వారి ద్వారానే కల్గుతుంది. ఈ దృక్పథాన్ని బట్టి, చూచినట్లయితే డబ్బు, బడ్జెట్ అనేవి సంఘ పరిచర్యకు కొంతవరకు మాత్రమే మేలు చేయగలవని చెప్పవచ్చు.

2 కొరింథీయుల పత్రికలో పౌలు తన పరిచర్యలో ఎదుర్కొంటున్న కానుకల విషయాలకు సంబంధించినవాటిని రెండు అధ్యాయాల్లో సంక్షిప్త పరిచాడు. పౌలు పరిచర్య అంతటిలో కానుకలను సేకరించడం ముఖ్యమైనదిగా ఉంది. ఆయన సేవ ప్రారంభంనుండి కూడ యెరూషలేములోని బీద క్రైస్తవుల కోసం చందాలు పోగుచేయడమనేది ఒక బాధ్యతతో చేసాడు (గలతీయులకు 2:10). ఈ చందాలు పోగుచేయడం గురించి తాను కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రికలో ప్రస్తావించాడు (16:1, 2). తర్వాత రోమీయులకు వ్రాసిన పత్రికలో అతని జీవితం ఒక మలుపు తిరిగింది (రోమీయులకు 15:22–29), కొన్ని సంవత్సరాలు గడిచిపోయాయి, కాని చందాలు యెరూషలేము వారికి అందించడం జరగలేదు. అయితే కానుకలను పౌలు వారికి అందించడం మానలేదు. ఎందుకంటే, చందాలు సేకరించడం కూడ ఆయన జీవితంలో పెద్ద ప్రణాళిక కాబట్టి యెరూషలేము వారికి ఆ చందాలను అందించడంలో తనకు ఎలాంటి అపాయం ఎదురైనా అతను దానికి సిద్ధంగా ఉన్నాడు.

ఈ చందాను జమచేయడం పౌలుకు అనేక సంవత్సరాలు పట్టింది. అది ఏదో కరువు బాధితుల విరాళంకంటే అధికంగా ఉండాలని ఆశించినట్టు విశదమవుతుంది. అన్య సంఘాలనుండి యూదా సంఘాల క్షేమాభివృద్ధి కోసం చందాలు సేకరించడమనేది యిక్కడ సంఘ ఐక్యతకు చిహ్నంగా ఉంది. సంఘాల త్యాగం, ప్రేమ మరియు సంఘ అవసరాల ప్రాధాన్యతలకు చిహ్నంగావుంది. డబ్బు గురించి మాట్లాడడానికి పౌలు ఎన్నడు వెనుకాడలేదు. ఎందుకంటే డబ్బు అనేది మన ప్రయాసకు, మన ప్రేమకు తార్కాణమని ఆయనకి బాగా తెలుసు. కాబట్టి మనం డబ్బు ఖర్చు చేసే విధానమును బట్టి మనకు మన జీవితాల్లో ఏవేవి ముఖ్యమైనవో తెలుసుకోవచ్చు. యెరూషలేములో ఉన్న సంఘాల కోసం అన్య జనులున్న సంఘాలు ఇంత త్యాగం చేస్తున్నాయంటే, మీ క్షేమంపట్ల మాకెంతో బరువు బాధ్యతలున్నాయి అని వారు చెప్పినట్లుంటుంది.

2 కొరింథీయుల పత్రికలో ఆర్థిక సహాయం కోసం అత్యవసరంగా అర్థించడం అనేది గమనించదగ్గ విషయం, యిక్కడ పౌలు యొక్క నమ్మకాన్ని సవాలు చేసినట్టుంది. ఒకవేళ పౌలు కూడ తన సేవకోసం డబ్బును తీసికున్నాడా అన్నంత అనుమానం కూడ కొందరికి కలిగియుండవచ్చు (11:7–11). పౌలు తన అక్కరలు తాను కలిగియుండి బహుశ ఆయన యితర సంఘాలమీద ఆధారపడి యున్నాడేమోగానీ కొరింథీయులకు మాత్రం భారంగా లేడు (11:9). ఏదిఏమైనప్పటికి డబ్బు విషయం మాత్రం మాట్లాడడానికి ఇప్పుడు అవకాశం వచ్చింది. తన మొదటి విన్నపం చేసి యిప్పటికే ఒక సంవత్సరం యిట్టే గడిచి పోయింది (8:10). తర్వాత 8 మరియు 9 అధ్యాయాల్లో మరలా తన విన్నపాన్ని తెలియ చేస్తున్నాడు. యిది తన కోసం కాదు కాని తన జీవితంలో తీసికున్న గొప్ప ప్రణాళిక కోసం మాత్రమే విన్నపం చేశాడు. యిప్పటికే కొరింథీ సంఘం తనమీద ఎంతో నమ్మకం కలిగియున్నందున, యిప్పుడు వారిని డబ్బు కోసం ఎంతో నిశ్చయతతో అడుగుతున్నాడు. కొన్నిసార్లు చందాలు క్రమంగా పోగుచేయడం, పంచిపెట్టడం, మరియు లెక్కలు చూడ్డం, యితర జాబితాలు క్రమంగా చేయడం మనకు అనవసరం కావచ్చేమోగాని లేదా విసుగుదల కలిగించియుండవచ్చుగాని యివ్వన్నీ పౌలు తన పరిచర్యలో ఒక ముఖ్యమైన బాధ్యతగా గుర్తించాడు.

## మాదిరి సంఘం (8:1-6)

మనకు కొన్ని మాదిరి చూపించి నడిపించే విధానాలున్నట్లయితే తరుచుగా మేలు పొందుతుంటాం. కొందరు వ్యక్తులు క్రైస్తవ సేవలో మాదిరి చూపించు వ్యక్తులుగా నిలిచి అర్థవంతమైన సేవ అంటే ఎలా ఉంటుందో అన్న లోతైన విషయాన్ని తెలియ చేస్తుంటారు. ఇదే విధంగా ఒక సంఘం మొత్తం కూడ ఒక మేలైన ఫలవంతమైన సేవకు సవాలుగా నిలువగలదు. దీనివల్ల ఎలాంటి సేవా కార్యక్రమాలు మనం చేపట్టాలి, ఏలాంటి విధానాలు యింకా ఫలవంతమైన పరిచర్యకు ప్రోత్సహిస్తాయో యిట్టే గమనించగలం. 8 అధ్యాయం 1–6 భాగంలో మనం చూచినట్లయితే మాసిదోనియ సంఘం దాతృత్వము (8:2) విషయములో కొరింథీ సంఘానికి మాదిరిగా ఉంది (చూడు రోమీయులకు 15:26). యితర సంఘాలలవలె వారు కూడ "శ్రమల పరీక్షలో" పాలి భాగస్తులయ్యారు (ఫిలిప్పీ 1:7, 1 థెస్సలొనీకయులకు 1:6; 2:14). మాసిదోనియ వారి ప్రత్యేకతేమంటే వారు పరీక్షలో బహు నేర్పుగా శ్రమలను దాటి వచ్చారు.

మాసిదోనియ సంఘం సమకాలిక సంఘాలకు ఒక మాదిరిని కనబరుస్తోంది. వారి "అమితమైన ఆసక్తికి" మనం ముగ్ధులైపోతున్నాం ఎందుకంటే వారు నిరుపేదలైనను "వారి దాతృత్వము బహుగా విస్తరించెను" (8:2) వారు వారి "సామర్థ్యము కంటే ఎక్కువగా యిచ్చారు" (8:3). ఒక సంపన్నతగల సంఘాన్ని ధారాళంగా యివ్వమని ప్రోత్సాహ పర్చడం ఎలాగు అని ఆలోచనలో పడే మనం తన అధికమైన పేదరికాన్నుండి ధారాళంగా యిచ్చే సంఘాన్ని చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. మాసిదోనియ క్రైస్తవులు క్రైస్తవ సమర్పణగల వారైనందున వారు పేదరికం కలిగియున్నారని కొందరంటున్నారు.ఎంతో భాగ్యవంతులుగా వుండవలసిన దానికి బదులుగా బీదలుగా ఉన్నారు. బహుశ వారి క్రైస్తవ సమర్పణలలోని ఆసక్తినిబట్టి వారి జీవనాధారమైన ఉద్యోగాలు పోగొట్టుకొని యుండవచ్చు. ఏది ఎలా ఉన్నా వారు ఎంతో ధారాళంగా యిచ్చారు.

ఇక్కడ "ధారాళంగా" అనే మాటను (హెప్‌లోట్స్ *haplotes,* 8:2) దీని అర్థమేమంటే "శుద్ధాంతఃకరణం." ఈ మాట ఏమని సలహానిస్తుందంటే యథార్థ హృదయముగల వారిగాను మరేస్వంత ఉద్దేశాలు లేనివారిగా వుండాలని (పోల్చు కొలస్సీయులకు 3:22; ఎఫెసీయులకు 6:5). ఈ మాట డబ్బు యివ్వడం అనే భావంతో వాడబడింది కాబట్టి ఏమని సలహానిస్తుందంటే "ధారాళంగా" అంటే ఒక ఉద్దేశంతో అని (పోల్చు రోమీయులకు 12:8). ఈ మాట ఏమని సూచిస్తుందంటే మాసిదోనియ వారు కడుబీదలైనప్పటికి ధారాళంగా యిచ్చారు అని: వారి ఉద్దేశాలను మార్చుకోకుండు "శుద్ధాంతఃకరణముగలవారై" వారి సమర్పణాయుతమైన కానుకలు యిటు సంఘ పరిచర్య నిమిత్తమనియు మరి ఏ విధి నిర్వహణల నిమిత్తమని తేడాలేకుండ యిచ్చారు, ధనాన్ని యివ్వడం అనేది వారి జీవితంలోని ప్రాముఖ్యతల గమనికను ప్రతిబింబిస్తుంది. అందుచేత దాతృత్వంలో యివ్వడం అనేది నిర్దిష్ఠ గమ్యాలను చేరుకోవాలన్న శుద్ధాంతఃకరణ మనస్సులో చేసేపని అంటూ మాసిదోనియ వారు మనకొక మార్గ దర్శకంగా నిలుస్తున్నారు. ఎవరన్నా సరే యిచ్చేటప్పుడు వారి గమనం ఈ లోక సంపదల మీదను, క్రీస్తు పని నిమిత్తమును అనే రెండు ఉద్దేశాలతో ముడిపడియున్నట్లయితే వారు దాతృత్వముతో యివ్వలేరు. వారు గొప్ప ధనికులైయుండవచ్చు, కాకపోవచ్చు. ఎవరైతే ఏక "శుద్ధాంతఃకరణం గలవారై" యుంటారో వారు బీదరికంలోనైనా ధారాళంగా యివ్వగలవారై యుంటారు.

మనం బడ్జెట్, పన్ను చెల్లింపులను, మరియు ఆర్థిక సంబంధమైన భారం గురించి మాట్లాడునప్పుడు ఏ యితర ఆర్థికమైన వ్యాపారాలవలనే మాట్లాడుతుంటాం గనుక అసలు మనం అందుకే ఆసక్తికరంగా యివ్వలేక పోతున్నామని నేను అనుమానిస్తున్నాను. ఇక ఈ విధమైన సంభాషనకు అలవాటైన మనం చివరకు సంఘ పక్షమైన ఆర్థిక విషయాల గురించి కూడ యిదే దోరణిలో "ఆత్మీయత" లేకుండ మాట్లాడుతుంటాం. ఈ సందర్భంలో మనం ఆది సంఘంనుండి విలువైన పాఠాన్ని నేర్చుకోవలసి ఉంది. ఎందుకంటే మన ఆది క్రైస్తవులు సంఘానికి సంబంధించిన ఆర్థిక విషయాలను గూర్చిగాని వారి కానుకలు సమర్పించడాన్ని గురించి గాని అంత చులకనైన ప్రభుత్వ ఖజానాకు సంబంధించిన భాషతో ఎన్నడు మాట్లాడలేదు. మాసిదోనియవారు "పరిశుద్ధుల కొరకైన పరిచర్యలో పాలుపొందు" విషయములోను మనఃపూర్వకముగా మమ్మును వేడుకొన్న విధానం ఈ సందర్భంలో మనలను ఎంతో ఆకట్టుకొంటుంది (8:4). ఈ వాక్యాన్ని NIV బైబిలు తర్జుమా చూచినట్లయితే "పరిశుద్ధుల కొరకైన ఈ పరిచర్యలో పాలుపొందు విశేషావకాశం" అని తర్జుమా చేయ

బడింది. చందాలివ్వడం, పోగుచేయడమనేది ఏదో యివ్వాలి కాబట్టి యివ్వడం అనే ఆర్థిక పరమైన కట్టుబాటు కాదు గాని అది "పరిశుద్ధుల కొరకైన పరిచర్య." ఈ మాటను ఆదిమ గ్రీకు భాషలో చూచినట్లయితే "సహకారం" లేదా "పరిచర్య" అని ఉంటుంది (NIV; NEB). డయాకొనియట్ (*diakoniat*) అని ఉంది. అంటే అది క్రొత్త నిబంధనలో "పరిచర్యకు" వాడబడిన మాట.

"పరిచర్య" (డయాకొనియ *diakonia*) అనే మాట క్రొత్త నిబంధనలో చాలా ప్రాముఖ్యమైన మాట. ఈ మాటకు అసలైన అర్థం స్వార్థాన్ని విడిచిపెట్టడం: బల్ల దగ్గర ఆహారం వడ్డిస్తూ పరిచర్య చేయడం. అంటే, ఒక యజమాని యింట్లో ఒక పనివానిగా ఉంటు యితరుల కోసం బ్రతకడం అని మూలార్థం. ఇతరులకు పరిచర్య చేసే సేవకునిగా రావడం ద్వారా యేసు ఈ మాటకు ఒక గౌరవాభిమానాలను ప్రోదిచేశాడు (మత్తయి 20:28) అంతే కాదు మీరు ఒకరికొకరు పరిచర్య చేసుకోండి అంటూ తన శిష్యులను (లూకా 22:26) కోరాడు. ఒక శిష్యుని గురుతేమంటే, పరిచర్య (*diakonia*). అంటే ఒకరికొకరు ఆత్మీయ క్షేమాభివృద్ధి కలుగ చేసుకొనడంలోని "నిస్వార్థ పరిచర్య" అని చెప్పాలి. ఇతరులను ప్రేమిస్తూ పరిచర్య చేయడం (పోల్చు 1 కొరింథీయులకు 16:15; హెబ్రీయులకు 6:10; ఫిలేమోను 13; 2 తిమోతి 1:18).

క్రొత్త నిబంధన ప్రకారం చూచినట్టయితే పరిచర్యకు అనేక మార్గాలున్నాయి. "పరిచర్య చేసే పని" సంఘం అంతటి పనియై ఉంది (ఎఫెసీయులకు 4:12). "పరిచర్యలు నానావిధములు," అయితే "ప్రభువు ఒక్కడే" అని పౌలు అన్నాడు (1 కొరింథీయులకు 12:5). పరిచర్యలో ఒక ముఖ్యమైన భాగం డబ్బు ఇవ్వడం. మాసిదోనియా సంఘం యెరూషలేం సంఘానికి చేయూత నిచ్చే విషయంలో పాలుపొంపు కలిగివుండాలనుకున్నప్పుడు వారు సంఘం అభివృద్ధిలో వారికొక పరిచర్య ఉందని గ్రహించారు. పౌలు యెరూషలేముకు చందాలు తీసికొని వెళ్ళినప్పుడు పరిశుద్ధులకు పరిచర్య చేయడానికి వెళ్ళాడు (రోమీయులకు 15:25). పరిచర్య నానా విధములుగా వుండడం చూచినప్పుడు మనం మనకోసమే జీవించడం లేదన్న విషయాన్ని కనపరుస్తాం (5:15). మాసిదోనియా వారివలె ప్రభువునకు మనలను మనం అప్పగించుకొన్నాం అని కనబరుచుటకు కానుకలను యివ్వడమనేది అనేక పరిచర్యలలో ఒకటై ఉంది (8:5).

కానుకలు యివ్వడంలో మనం కూడ పాలిభాగస్తులమైతే మనం కూడ "పరిచర్య" చేసేవారమే. అలాంటప్పుడు, పరిచర్యలన్ని కూడ ఏదో ఒక రకంగా యితరులకు సేవ చేయడానికేననే సత్యాన్ని సంఘం గమనించవలసిందే. ప్రతి పరిచర్య కూడ మనకోసం తన్నుతాను అప్పగించుకొన్నవాని పనిని కొనసాగించడానికే: డిజాస్టర్ రిలీఫ్ (ప్రమాదమునుండి కాపాడుట) కొరకు ప్రత్యేక ఔదార్యమును, మన పిల్లలకు బోధించువారి సహాయార్థం మరియు మిషనరీల కొరకైన సహాయం చేయుటకు మనలను మనం "సమర్పించు" కొన్నప్పటినుండే మన అత్యవసరమైన పరిచర్యలను ప్రారంభించామని మనమంతా గ్రహించాలి. మాసిదోనియావారివలె, మనం ఆయా కార్యక్రమాలలో పాల్గోనడం, కమిటిల్లో, బడ్జెట్ నివేదికల్లో సభ్యత్వం కలిగియుండడం మాత్రమే కాక, ప్రస్తుతమున్న ఆయా పరిచర్యల్లో కూడ పాల్గొనుటకు మనకు అవకాశం ఉంది.

## ప్రేమకు నిదర్శనం (8:7-15)

మాసిదోనీయులు పరీక్షనెగ్గారు (పోల్చు 8:2) వారికి వారు సంపూర్ణంగా ప్రభువుకు అప్పగించుకున్నారు అన్న విషయంలో నెగ్గారు (8:5). వారి ప్రేమకు "నిదర్శనం" చూపించ వలసిందని కొరింథీయులను పౌలు అడుగుతున్నాడు (8:7, 8). "ఇతరుల చిత్తశుద్ధిని మీకు చూపుట చేత మీ ప్రేమ ఎంత యథార్థమైనదో పరీక్షింపవలెనని చెప్పుచున్నాను" అని NIVలో ఉంది. ఏదో ఆత్మీయతను ప్రదర్శించడం ప్రేమను ఒలకబోయడం కాదుగానీ ఇతరుల కొరకు త్యాగం చేయడం అనే దాంట్లో మన ప్రేమ నిరంతరం పరీక్షించబడుతుంది. అది వేషధారణ ప్రేమగా కూడ మారవచ్చు (రోమీయులకు 12:9). పౌలు కొరింథీయులను దర్శించడం ద్వారా, ఉత్తరాలద్వారా మరియు రాత్రుల్లో నిద్రలేకుండ జాగరణలు చేసి కూడ తన ప్రేమను కనపరచాడు (పోల్చు 2:4; 6:6). క్రీస్తు "మనకోసం" తన గొప్ప భాగ్యాన్ని విడిచిపెట్టి మనం ధనవంతులం కావడానికి తన ప్రేమను కనపరచాడు (8:9). ఇతరులకు పరిచర్య చేయుట ద్వారా యథార్థమైన ప్రేమ అనేదాంతో బహిర్గత మవుతుంది. తద్వారా పౌలు ఏమంటున్నాడంటే కాబట్టి మీ ప్రేమ యథార్థమైనదనియూ మీ విషయమైన మా అతిశయము వ్యర్థము కాదనియు వారికి సంఘములయెదుట కనబర్చుడి (8:24). ఒక సంఘం మాదిరికరమైన సంఘంగా పరిచర్య ధర్మం నెరవేర్చుట మంచిది. దీన్ని కొరింథీ సంఘం మాసిదోనియ సంఘంలో చూచింది. మన ప్రేమ కపట ప్రేమకాదని లోకానికి కనబరుస్తూ ఒక *మాదిరి సంఘంగా* మన మనుగడను సాగించడానికిదే సమయం.

పౌలు కొరింథీ సంఘానికి యిస్తున్న సవాలును మనం చదివేటప్పుడు అది మనకు కూడ అని భావించాలి. మనలో ఎంతమందిమి "పరీక్ష నెగ్గిన" మాసిదోనియ సంఘంలా ఉన్నాం. మనలను మనం ఖాళీ చేసుకొని యితరులకు ప్రేమ పరిచర్య చేసేవారంగా ఉన్నాం. కొరింథీయులు వారి అనేక చర్చల్లో సమావేశాల్లో వారు సంఘం యొక్క ఉద్దేశాన్ని బాగా గుర్తుంచుకోవాలంటూ సవాలు చేయబడినారు. యేసు యొక్క మాదిరిని అనగా యితరుల కోసం "దరిద్రులుగా" మారడం అనే మాదిరిని అనుసరించే సంఘాలు ప్రస్తుత యుగంలో ఏదో కొన్ని గొప్ప సంఘాలు మాత్రమే ఉన్నాయి. ఈ రోజుల్లో కొందరు వ్యక్తులు "వారి పేరు ప్రతిష్ఠల కోసమే" బతకాలని శోధించబడుతున్నట్లు సంఘాలు కూడ అధికారములను పేరు ప్రతిష్ఠలను చలామణి చేసుకోవాలంటూ తప్పు దోవలోవున్నాయి. ఈ రోజుల్లో సంఘాలు క్లబ్‌ల్లా తయారై ప్రజానీకాన్ని అనుకూలమైన సరదాలు ఆసక్తికరమైన కార్యక్రమాలు వారిని ఆకర్షించే వినోదాలు వేడుకలు చేస్తున్నాయి. మనంకూడ కొరింథీ సంఘంలా పరీక్ష నెదుర్కొంటున్నాము. అనేక సంఘాలు కూడ విఫలమైన రీతిగా వుండడం గమనిస్తున్నాము. మనం ఈ పరీక్షలో నెగ్గాలంటె యేసు మన కోసం "బీదవాడెలా అయ్యాడో" ఆలాంటి మాదిరి చూపుతూ యితరుల పట్ల మన ప్రేమను కనపర్చు సంఘం జీవితం జీవించవలసియుంది.

## ఎలాంటి విమర్శనైనా త్రోసివేయడం (8:17-24)

త్యాగ పూర్వకంగా యిచ్చేవాళ్ళను చందా అడిగేవాళ్ళు భాగ్యవంతులగుటకు ఉపయోగించుకొంటున్నారనే సహజమైన అనుమానానికి గురియగుచున్నారు. మత సంస్థల స్కాన్‌డిల్ (అపకీర్తి కలిగించు) వలన ఈ అనుమానమును బలపరుస్తున్నాయి. మత పరమైన

పన్ను మినహాయింపు పొందుతున్న సంస్థలు చందాను పోగుచేయుటకు వాడుతున్న ఆడంబర పూర్వకమైన నిధుల సేకరణ విధానాలను ప్రసార మాధ్యమం ప్రచురిస్తున్నాయి. ఆ డబ్బులోని ఎక్కువ శాతం యింకా ఎక్కువ నిధులను సేకరించుటకు ఉపయోగిస్తారు. అనేక ఉదాహరణ లలో, సంస్థలు నిధుల సేకరణ ఉద్దేశం కొరకే ఉన్నాయి. పరిచర్య చేయుటకు ఆ నిధులను ఉపయోగించుట కంటె నిధుల సేకరణ కొరకు ఎక్కువగా ఉపయోగిస్తుంటారు.

చిల్లర వర్తకత్వం యొక్క అనుమానమునుండి ఉచిత పరిచర్య తప్పించుకోలేదు. ఈ "విస్తారమైన ధర్మం" (8:20) అనుమానమును కలిగించునని పౌలు ఎరిగి యుండెను. పౌలు పరిచర్య యొక్క నిజాయతీ ప్రశ్నింపబడగా ఆయన పరిచర్య సక్రమతగల పరిచర్యయని ఒక సామాన్య ప్రేక్షకుడు ఎలా నమ్మగలడు? డబ్బు వ్యవహారంలో తన నమ్మకత్వాన్ని రుజువు చేయడం ప్రాముఖ్యమని ఎంచాడు. అతడొక్కడే డబ్బును నిర్వహించలేదు. అతడు తీతును పంపాడు. తీతు కష్టమైన పరిస్థితులలో తన సమర్పణను కొరింథీయులకు చూపినవాడు (7:5-16). "సువార్త విషయము సంఘములన్నిటిలో ప్రసిద్ధిచెందిన సహోదరుని" (8:18) అతనితో కూడ పంపబడెను. ఆతనియందు సంఘము నమ్మికకలిగియున్న వాస్తవమును బట్టి అతడు నమ్మదగిన సహోదరుడని ఎంచబడెను. మూడవ సహచరుని గూర్చి "మా సహోదరుని పంపుచున్నాము" (8:22) అని ప్రస్తావించబడింది. అతడుకూడ "పరీక్షింపబడి, ఆసక్తిగలవాడని" కనుగొన్నారు. వీరందరు "సంఘముల దూతలు" (8:23), వీరి చిత్తశుద్ధిని ఎవరూ ప్రశ్నించలేరు.

8:20, 21లో సంఘానికి సంబంధించిన డబ్బు విషయంలో పౌలు ఎందుకు అతి జాగ్రత్త చూపించవలసి వచ్చిందో ప్రస్తావించాడు. ఈ విషయం తన స్వంత మాటల్లో "మేము విస్తారమైన ధర్మము విషయమై పరిచారకులమై యున్నాము గనుక దానిని గూర్చి మామీద ఎవడును తప్పుమోపకుండ మేము జాగ్రత్తగా చూచుకొనుచు ..." అని అంటున్నాడు పౌలు (పోల్చు 8:20). ఒక పేరు పొందిన సేవకుడు కేవలం గౌరవ ప్రతిష్ఠలతో మాత్రమే జీవించడం కాదు. ఆ విషయంలో ఎవరు తన నమ్మకత్వాన్ని వ్రేలెత్తి చూప లేనంతగా జీవించాలి. అన్న సంగతి పౌలుకు బాగా తెలుసు (పోల్చు 8:21). ఇదే మాదిరి మాటలనే 6:3లో "మా పరిచర్య నిందింపబడకుండు నిమిత్తము ఏ విషయములోనైనను ఆభ్యంతరమేమియు కలుగజేయక ..." అని అంటున్నాడు. ఇంకా 8:19, 20 వచనాల్లో తన పరిచర్యలో డబ్బుకు సంబంధించిన బాధ్యతలు కూడ ఉన్నాయంటున్నాడు. నిజానికి డయాకొనియో (*diakoneo*) అనగా "పరిచారకుడు" అనే అర్థమిచ్చే క్రియా వచనాన్ని రెండు చోట్ల వాడుతున్నాడు. NIVలో "నిర్వహించు" అని వాడబడింది. ఈలాంటి పరిచర్యలో సంఘం మొత్తం పాల్గొనవచ్చు కానీ కొంత మందికి మాత్రమే చందాల సేకరణ పంచి పెట్టడం అనే బాధ్యతవుంటుంది.

ఇక్కడ పౌలు అంటున్న మాటల్లో ఎంత గూఢార్థంవుందో సంఘం తప్పక గ్రహించవలసియున్నది, ఏమంటున్నాడంటే, "దేవుని దృష్టియందును మానవుల దృష్టి యందును" (పోల్చు సామెతలు 3:4) అంటూ ఆ వాక్య భాగాన్ని గుర్తు చేసినట్లున్నాడు. మనం అనేకులను "తమ్మును తాము సమర్పించుకోవాలి" అంటూ ధారాళంగా కానుకలు యివ్వండి అంటూ మనం అర్థిస్తాం. అలాంటప్పుడు మనం కూడ ఎవరైతే కానుకలు వసూలు చేస్తున్నారో వారి నమ్మకత్వం నిజాయితీ మీద ఎలాంటి అనుమానం లేకుండ ఉండాలని, అంతేగాక ఏ ఏ విధానాల ద్వారా వసూలు చేస్తున్నామో ఏ విధంగా పంచిపెడుతున్నామో

అనేదాని పట్ల ఎలాంటి అపోహలు లేకుండ ఉండాలి. ఏ సంఘమైన ధనాన్ని బాధ్యత రహితంగా నిర్వహిస్తుందంటే ధారాళంగా ఇచ్చే హృదయాలను అనుమాన అపోహాలకు గురిచేసే సంఘంగా వుంటుందని చెప్పాలి. ఇతరులు ధనాన్ని విచక్షనా రహితంగా ఖర్చు చేస్తుందంటే యిక కానుకలివ్వాలి అన్న ఆసక్తికరమైన పరిచర్యమీద దెబ్బతీసినట్టే. ఒక క్రమమైన పరిచర్య అనేది, ఎవరైనా క్రమమైన రికార్డు చేస్తూ, సంఘ లెక్కలు క్రమబద్ధీకరణ చేస్తారో అలాంటివారికే యివ్వాలి. తర్వాత డబ్బు ఎలా ఖర్చు చేయబడుతుందో అన్న విషయాలు ఎప్పటి కప్పుడు తెలియజేస్తూంటారో వారిది అసలైన సంఘమంటే. మనం సంఘ పనిని అటు ఆత్మీయత ఇటు లోకరీతి అన్న విధానాలను వేరుచేసి ఆలోచించడంలో మన విశ్వాసం యొక్క శ్రేష్ఠతను తక్కువ చూపు చూస్తున్నాం. సంఘ నిధిని “నిర్వహించడం” అనే దాన్ని పౌలు తన పరిచర్యలో బాధ్యతతో నెరవేర్చాడు. ఏదైనా క్రమమైన సంఘం బాధ్యత రహితమైన విధానానికి పూర్తిగా స్వస్తి చెబుతుంది. తద్వారా సంఘం విధానం పట్ల ఎలాంటి అనుమానాలు అపోహలు ఉండనే ఉండవు.

## ఈ ప్రజా సేవ (9:1-12)

ఏ పరిచర్య అయినా ఎంతో ఉత్సాహవంతంగా ప్రారంభమై పడిపోయినట్లయితే మనలను అవినీతికి గురి చేస్తుంది, మనం చేయాలనుకున్న పరిచర్యకంటె పరిస్థితులు మరియు సమస్యలు ప్రాముఖ్యమైనవిగా ఉన్నందువలన ఇలాంటి అపజయాలు జరిగియుండవచ్చు. కొరింథీ సంఘం కూడ ఈ చందాలు పోగుచేయడంలో తలమున్కలై అసలు సిసలైన సంఘ పరిచర్యను అశ్రద్ధ చేసారు అనేది ఒక ఉదాహరణ. ఈ విషయమే పౌలుగారు ప్రస్తావిస్తూ వారి ప్రాముఖ్యమైన పరిచర్య ఒక్క సంవత్సరమైనా పూర్తి కాలేదు అంటున్నాడు (8:10; 9:2). ఏదో గొప్ప గొప్ప ప్రణాళికలు కలిగి యుండడం కాదుగాని వాటిని పూనుకొని చేసి ముగించడం ప్రాముఖ్యమంటూ వారికి గుర్తుచేస్తున్నాడు. “కావున తలపెట్టుటకు సిద్ధమైన మనస్సు మీలో ఎలాగు కలిగెనో ఆలాగే, సంపూర్తియగునట్లు మీరు ఆ కార్యమును ఇప్పుడు నెరవేర్చుడి” (8:11) అని అతడు అన్నాడు. అనేక సంఘాలు ఎంతో గొప్ప ప్రణాళికలు చేపట్టారు. కానీ కొన్ని సంఘాలు మాత్రమే చివరకు చేసి ముగించగలిగారు.

క్రొత్త క్రొత్త ప్రణాళికల కోసం కలలు కనడం కంటే పాత వాటిని ఎంతో సమర్పణతో చేయడం మంచిది. మనం క్రొత్తవాటి గురించి వివరించేటప్పుడు, అంతా సాధ్యమే అన్నట్లు పొగడతలు పలుకుతూ వివరిస్తూంటాం. కానీ ఒక సారి గత పరిచర్యను మన్ననలోకి తీసికుంటే మనము పౌలుగారితో “పరిశుద్ధుల కొరకైన యీ పరిచర్యను గూర్చి మీ పేర వ్రాయుటకు నా కగత్యములేదు” (9:1) అని చెప్పవలసి యున్నది. ఈ వచనాన్ని “*ఈ విషయం వ్రాస్తూ* ఉండడం అనవసరం ...” అని కూడ అనువదించవచ్చు. (డయాకొనియా, *diakonia,* 9:1), పరిచర్యను గురించి యింతకు ముందే వివరించబడింది. దానిలో క్రొత్తదేమిలేదు.

దాని యొక్క నవ్యతను పోగొట్టుకున్న పరిచర్యను యింకా ఎలా కొనసాగించగలం? ఈ కొరింథీ సంఘంవాళ్ళు అందరి ముందు తనకు తలవంపులు తెస్తారేమో అని పౌలు అనుకున్నాడేమో అని నాకు అనుమానం కలుగుతుంది. ఒక సంవత్సరము గడిచాక, ఆ పథకంలో అత్యవసర పరిస్థితులు తలెత్తుతాయి (9:4). ఇక్కడ చందాలు పోగుచేయడమంటే అది ఒక “పరిచర్య” లేక “సేవ” అంటూ వారికి గుర్తుచేస్తూ ప్రోత్సహిస్తున్నాడు (9:1). తరువాత

ఏమన్నాడంటే వారి యొక్క సమర్పణ మాసిదోనియ వారిని ఎంతో "ప్రోత్సాహపరచిందని" కొరింథీయులతో అంటున్నాడు. మాసిదోనియ సంఘం సమర్పణాయుత పరిచర్యకు ఒక మాదిరిగావున్నది (8:1–7) అంటే కేవలం కొరింథీయులు వారికై వారు చూపించిన మాదిరి ద్వారానే "ప్రోత్సాహాన్ని" పొందింది (9:1–5)! ఒక సంఘం ద్వారా మరొక సంఘం నేర్చుకుంటుంది, ఆయా సమయాల్లో సంఘ జీవితం ఒక మంచి మాదిరిగా నిల్పడం మరియు మంచి మాదిరిని అనుసరించడం జరుగుతుంది. సేవ అంటే మన జీవిత విధానం అన్న మాదిరిని యేసు చూపించినప్పటినుండి మనం ఒకరినుండి ఒకరం నేర్చుకోడానికి మొదలు పెట్టాము.

మంచి జ్ఞాపకాల ద్వారా పరిచర్యలు అభివృద్ధిలోకి వచ్చాయి. గతంలో మనం ఎలాంటి పలుకుబడి కలిగియున్నామో అనే దాన్ని మన పాత జ్ఞాపకాలు గుర్తు చేస్తూంటాయి. మన మాట యితరులను ఎంత ప్రోత్సాహపరచిందో జ్ఞాపకానికి తెచ్చుకుంటాం. మనం నాయకత్వాన్ని వహించిన పరిచర్యను విడిచిపెట్టడమనేది మనలను అవినీతి పెడ దోవలో పడేస్తుంది.

ప్రస్తుతం మాసిదోనియ సంఘం కొరింథీ సంఘానికి మార్గ దర్శకంగా నిలుస్తుంది (8:2), పౌలు వారియొక్క అమితమైన దాతృత్వాన్ని వివరించియున్నాడు. ఈ మాటనే "ఏకాగ్రతా ఉద్దేశము" (*haplotes*) అనే ఈ భావాన్ని 9:11, 13లో కొరింథీయులను అర్థించడం జరిగింది, అంటే "ఔదార్యము" అనే అర్థము వస్తుంది. "మాసిదోనియా వారు పరిచర్య విషయంలో ఎలాంటి సమర్పణ ఏకాగ్రత కనపర్చియున్నారో దాన్ని మీరు అనుసరించడానికిదే మంచి సమయం అంటూ" పౌలు వారిని హెచ్చరించి ప్రోత్సహించడం చూస్తున్నారు. ఈ పరిచర్యలో వారు పాలుపొందు విధానమెలా ఉందంటే వారి ఉద్దేశాలు ఎంత దృఢంగా నిశ్చయంగావున్నాయో అన్న సంకేతాలను సూచనలను అన్ని వైపులకు పంపిచగల స్థాయికి వచ్చాయి. ఉత్సాహముగా యివ్వడం అనే దాన్ని నొక్కి వక్కాణిస్తున్నారు (9:7). ఈ విషయం యేసు తన ఉపమానాల్లో (మత్తయి 13:44) ప్రస్తావించిన వ్యక్తి గురించి తెలియజేస్తుంది. అతడు ఒక పొలం కొనడానికి తన సమస్తాన్ని అమ్మియున్నాడు. మన ప్రాముఖ్య విలువలు సరిగా స్థిర పరచబడనందున మనం "కొంచెం కొంచెంగానే" (9:6) యిస్తున్నాము. మనకు యిచ్చే మనసుంటే ఎంతో ఉత్సాహంగా యిస్తాము (9:7).

మన సమర్పణ అనే దానికి ఒక ఉద్దేశం అంటూవుందన్న అవగాహన మనకు కలిగిందంటే అది మనలో ఔదార్యాన్ని దాతృత్వాన్ని పెంపార జేస్తుంది. పౌలు చందా వసూళ్ళ విషయంలో వాడే పదజాలం గమనించినట్లయితే దానివెనుక ఎంత వాస్తవమైన ఉద్దేశంవుందో అనే దాని గురించి అనుమానమే కలుగదు. 9:12లో ఈ "పరిచర్యను గూర్చి" అని అనడం చందాల విషయాన్ని పూర్తిగా వివరిస్తుంది (*diakonia tes leitourgias*). ఈ రెండు పదాలు పర్యాయ పదాలుగావున్నాయి. అవి పౌలు ఈ చందాల విషయం ఏమనుకుంటున్నాడో తెలియ చేస్తాయి. ఈ డయాకొనియా (*diakonia*) అనే పదం యితరులకోసం పరిచర్య చేయడం మరియు డబ్బుకి సంబంధించిన సేవ అనికూడ అర్థమిస్తుంది. లియోటర్జియా (*leitourgia*) అనే మాట ప్రత్యేకంగా ప్రజాసేవ కోసం వాడబడింది. రోమా 15:27లో యిది ఎవరైతే చందాలు పోగుచేస్తున్నారో వారి "పరిచర్యను" ఉద్దేశించి వాడబడింది. ఇదే మాట ఫిలిప్పీయులకు 2:30లో వాడబడింది. "నా యెడల మీ పరిచర్యలో ఉన్న కొదువను తీర్చుటకై అతడు ప్రాణమునైనను

లెక్కచేయలేదు” అంటూ ఎపఫ్రోదితును గురించి పౌలు అంటున్నాడు.

## ఇచ్చే వానికి ఒక వాగ్దానం (9:12-14)

ఇవ్వడం అనే పరిచర్య యొక్క ఫలితమేంటి? ఏదో ఒక విజయ ఫలితం లేకుండ ఈ సేవ ముగించడానికి మనం యిష్టపడం. అనేక శ్రేష్ఠమైన పరిచర్యల కోసం మనం యివ్వాలి అని సవాలు చేయబడినప్పుడు మనం ఎంతో ఆసక్తితో యివ్వాలనుకున్నప్పుడు మనం యిచ్చే ఆ కొద్ది కానుకలు ఏమైనా సేవను ఆదుకోగలవా అంటూ వాపోతాం. మన సంఘపు సంక్షిప్త కానుకలు మన దేశానికి సువార్త పని కోసం సరిపోవు. యెరూషలేము సేవార్థమై వారి కానుకలను గురించి కొరింథీయులు అలాంటి ప్రశ్నలతోనే వాపోయారు. మన డబ్బుతో నిధులతో దేవుడేం చేసుకుంటారు అనే సంశయాలను గురించి పౌలు ప్రస్తావిస్తున్నాడు. ఒక వ్యవసాయదారుడు కనుక కొద్దిగా విత్తి హెచ్చయిన పంట కోసం ఎదురుచూచునట్లుగా మనది కూడ “విత్తనం విత్తడం” లాంటి పరిచర్య (9:6). అత్యధికమైన పంటను మనకు ప్రసాదించేది యిక్కడ మన సంపద, నిధులు కాదుగాని, దేవుడే (9:10).

యేసు శిష్యులు ఐదు వేలమంది ఆకలిగొన్న ప్రజలను చూచినప్పుడు: “మీరు వారికి భోజనము పెట్టుడి” అంటూ యేసు యిచ్చిన సవాలుకు శిష్యులు ఖంగుతిన్నారు (మార్కు 6:37). యింత ప్రాముఖ్యమైన సవాలను ఎదుర్కోడానికి వారి దగ్గర ఉన్న నిధులు తక్కువే. అయితే ప్రభువు వారి రిక్తహస్తాలను, సంక్షిప్త నిధులను వారి దగ్గర తీసికొని అంతపెద్ద సమూహానికి ఆహారం వడ్డించాడు. జరిగిందేమిటంటే “వారందరు తిని తృప్తి పొందారు” (మార్కు 6:42). ఆయన హస్తాల్లోని అరకొర నిధులు దేవుని మహిమార్థమై నూరంతలుగా అయ్యాయి. మన సేవల్లో కూడ యిలాగే ఉంటుందంటాడు పౌలు. మనం యితరులకు పరిచర్య చేయడం మాత్రమే కాదు, అది అనేకులు “దేవునికి చెల్లించు కృతజ్ఞతాస్తుతుల” మూలముగా విస్తరించుచున్నది (9:12). మనకు కలిగిన దానిని పంచుకొన్నప్పుడు దేవుని కృప కార్యసిద్ధియగుచున్నది (9:14).

## ముగింపు

ఈ డబ్బు గురించి వ్రాయడం, మాట్లాడం అనేది “కొంచెం మోతాదు” (9:1) ఎక్కువైనట్లు అనిపించవచ్చుగాని, యిది ప్రభువు శిష్యుల యొక్క ప్రాముఖ్యమైన పనిలో ఒకటిగా ఉంది అంటూ పౌలు అంటున్నాడు. ఎప్పుడు మనం బడ్జెట్ కార్యక్రమాలు అంటూవుంటే యిక యితరుల కోసం “మనలను మనం సమర్పించుకోవాలి” అనే విషయాన్ని యింకా అనేక పరిచర్యలను గురించి మాట్లాడం మర్చిపోయినట్టే. ఇతరుల కోసం త్యాగం చేయడం ఎప్పుడు ప్రారంభిస్తామో అప్పుడు మనం “ఏకాగ్ర హృదయాన్ని” పొందియున్నామని మన జీవిత విలువల్ని పొందియున్నామని నిరూపిస్తున్నాం.